17 వ
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శుక్రవారం,5 జనవరి 2024

సూర్య ఎగ్జిక్యూటివ్ క్యాలెండర్,డైరీ ఆవిష్కరణ

నర్సాపురం, మేజర్ న్యూస్: సూర్య ఎగ్జిక్యూటివ్ క్యాలెండర్ ను తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతి రాజా రామ్మోహన్ నాయుడు గురువారం ఆయన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మీడియా రంగంలోకి కార్పొరేట్ సక్తులు వచ్చినప్పటికీ, విలువలకు కట్టుబడి అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం, అన్ని వార్తలను ప్రచురిస్తూ సూర్య ప్రజా మన్ననలు పొందుతుందని అన్నారు. పార్టీలక తీతంగా ఈ పత్రిక పనిచేస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో శంకు భాస్కర్ నాయుడు,మల్లాడిమూర్తి,ఆర్కె.వడ్డీ ఆకేష్,ముక్కు చిన్నబుజ్జి, నిమ్మకాయల బాబ్జి, నంద్యాల హనుమంతు తదితరులు పాల్గొన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో వీకే వీరభద్రరావుసూర్య డైరీ ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రిక ఏర్పాటు చేసి 18 సంవత్సరాల అవుతున్న ప్రజల పక్షాన నిలబడి సమస్యలపై పోరాడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్, వాసు,సురేష్, శ్రీరామ్ తదితరులు పాల్గొన్నారు.

12 వరకు ఓటర్ల జాబితా సవరణకు

గడువు పొడిగింపు

- సమీక్షించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

ఏలూరు, మేజర్న్యూస్ : ఓటర్ల సవరణ ప్రక్రియలో భాగంగా క్లెయిమ్స్, అభ్యంతరాలను పరిశీలించడానికి అలాగే నమోదు చేయించుకోవడానికి ఎన్నికల కమీషన్ ఈనెల 12వ తేదీ వరకు గడువు పొడిగించడం దుష్ట్యా పూర్తిస్థాయిలో ఓటరు జాబితాకు సంబంధించిన అంశాలపై జిల్లా కలెక్టర్ వె.ప్రసన్నవెంకటేష్నియోజకవర్గఇఆర్ఓలు, ఏఇఆర్ఓలతో సమీక్ష నిర్వహించారు. గురువారం కలెక్టరేట్ లోని గౌతమీ సమావేశ మందిరంలో ఎలక్ట్రారోల్కు సంబంధించి అంశములైన పిడబ్ల్యూ ఓటర్లు ఎక్కువగా తగ్గడానికి కారణాలపై,అలాగే 18-19 సంవత్సరాల ఓటర్లుగా నమోదు కాకపోవడానికి గల కారణాలు ప్రోస్పెరిటీ ఓటర్సు గురించి, ఫారం-6 ద్వారా 18సంవత్సరాలు దాటిన వారు ఓటరు నమోదు, ఆన్లైన్ అప్లికేషన్ల గురించి మరియు ఆన్లైన్ ఆఫ్లైన్ అప్లికేషన్, మరణాలు,వలసలు రీజన్ గురించి జండరు రేషియో గురించి, ఫారం డిస్పోజిబుల్ పంపిణీ స్టేటస్ మరియు ఇప్పటి వరకు స్వీకరణ, పోలింగ్ స్టేషన్సు, లొకేషన్స్, కలెక్షన్స్ తదితర అంశాలపై కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ నియోజకవర్గాల వారీగా సమీక్ష చేశారు. ఈ సమావేశంలో నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, జెడ్పి సిఇఓ కె. ఎస్.ఎస్.సుబ్బారావు, ఏలూరు, జంగారెడ్డిగూడెం ఆర్డీఓలు ఎన్ఎస్ కె.ఖాజావరి,ఎ.అద్దయ్య,డిప్యూటీకలెక్టర్స్ కె.గీతాంజలి, జివివి సత్య నారాయణ,తహశీల్దార్లు బి.సోమశేఖర్,నాంచారయ్య,సుమతి, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ చల్లన్నదొర, కలెక్టరేట్ ఏఓ రమాదేవి, తదితరులు పాల్గొన్నారు.

అతి సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలపై అవగాహన

- అధికారులకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సూచన

భీమవరం,మేజర్న్యూస్ : సమస్యాత్మక అతి సమస్యాత్మక పోలింగు కేంద్రాలు, ప్రాంతాలపై అవగాహన, సమన్వయం, అప్రమతం అవసరమని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులకు తెలిపారు.గురువారం స్థానిక కలెక్టరేట్ వశిష్ట కాన్ఫరెన్స్ హాల్ నందు రెవెన్యూ డివిజన్ అధికారులు, పోలీస్ అధికారులతోజిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా ఎస్పీ యు.రవి ప్రకాష్ సంయుక్తంగా సమావేశమై జిల్లాలో సమస్యత్మక, అతి సమస్యత్మకప్రాంతాలు, పరిస్థితులు, తీసుకోవాల్సినచర్యలపైక్షుణ్ణంగా సమీక్షించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, నిర్భయంగా నిర్వహించుకోవడానికి అన్ని ముందస్తు చర్యలను రెవెన్యూ, పోలీస్ అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి నివేదికలను సిద్ధం చేయాలన్నారు.సెక్టోరియల్ఆఫీసర్లు,పోలీస్ సెక్టోరియల్ఆఫీసర్లనుఇప్పటికే నియమించడం జరిగిందనివారి పరిధిలోఅన్నివిషయాలను సమగ్రంగా పరిశీలిం చాలన్నారు. గత ఎన్నికల సందర్భంలో నమోదైన కేసులు, సమస్యాత్మక ప్రాంతాలు, ఎన్నికలు నిర్వహణలో ఏర్పడిన అడ్డంకులు తదితర అంశాలను పరిగణలోనికి తీసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్లకు వెళ్లే మార్గాలు మ్యాపింగ్ ఎంతో కీలకమన్నారు.ఆయా మార్గాల్లో సులువుగా బస్సు వెళుతుందా, లేదా అనేది ముందుగానే పరిశీలించుకోవాలన్నారు. ఎన్నికల నిర్వహణలో ఆటంకం కలిగించే పరిస్థితులు అంగ బలం, అర్థ బలం, సామాజిక బలం వీటితో ఏర్పడవచ్చు అనే ప్రాంతాలను ముందుగాగుర్తించిదృష్టి సారించాలన్నారు. మద్యం, డబ్బు వలన ఏర్పడే ఆటంకాలను కూడా పరిగణలో తీసుకొని అవసరమైన ప్రాంతాల్లో చెక్ పోస్టను ఏర్పాటు చేయాలన్నారు.జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ యు.రవి ప్రకాష్ మాట్లాడుతూ జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికల నిర్వహణకు అన్ని ముందస్తు చర్యలను అధికారులు చేపట్టాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి, జిల్లా అదనపు ఎస్పీ వి.భీమారావు, సెబ్ ఎఎస్పీ ఏటివి రవికుమార్, జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి, భీమవరం, తాడేపల్లిగూడెం, నరసాపురం డివిజన్లు ఆర్డీవోలు కె. శ్రీనివాసులు రాజు, కె చెన్నయ్య, యం. అచ్యుత అంబరీష్, జిల్లా ఎక్సైజ్ అధికారి యల్.రంగారెడ్డి, భీమవరం , తాడేపల్లిగూడెం, నరసాపురం డిఎస్పీలు బి శ్రీనాథ్, సి.శరత్రాజ్ కుమార్,కెరవి మనోహర ఆచారి,సెబ్అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్. భార్గవ్, ఎక్సైజ్ సీఐ కె. బలరాం రాజు, ఎలక్షన్ తహశీల్దారు వై దుర్గా కిషోర్, ఎలక్షన్ డిప్యూటీ తహశీల్దార్ యం సన్యాసి రావు, తదితరులు పాల్గొన్నారు.

నిష్పక్షపాతంగా

ఎన్నికల విధులు

- వీడియోకాన్ఫరెన్స్లో పోలీస్ అధికారులకు జిల్లా ఎస్పి ఆదేశం

ఏలూరు,మేజర్న్యూస్ : ఏలూరు జిల్లా ఎస్పీ డిమేరీ ప్రశాంతి గురువారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలో ఉన్నఏలూరు,జంగారెడ్డి గూడెం,పోలవరం నూజివీడు సబ్ డివిజన్ లలో ఉన్న అన్ని పోలీస్ స్టేషన్ లలో ఉన్న సెక్టర్ పోలీస్ అధికారులతో రానున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ నందు జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ముఖ్యంగా సెక్టార్ పోలీస్ అధికారులు నిర్వహించవలసిన విధులను గురించి తెలియ చేస్తూ, వారు వారికి నియమించిన సెక్టార్ పరిధిలో సేకరించిన సమాచారం గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. సెక్టర్ పోలీసు అధికారులు వారికి కేటాయించిన ప్రాంతాలలో క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి ఆప్రదేశాల భౌగోళిక స్వరూపాలను గురించి క్షుణ్ణంగా అవగాహన చేసుకోవాలని, ప్రజలువారి ఓటు హక్కును నిర్భయముగా నిష్పక్షపాతముగా , స్వేచ్ఛగా వినియోగించుకునేలాగా చూసే బాధ్యత పోలీసు అధికారులపై ఉన్నదని, సెక్టర్ పోలీసు అధికారులు ఎన్నికలు జరిగేందుకు నిర్ణయించిన పోలింగ్ బూతులను పరిశీలన చేసి అక్కడ పోలింగ్ సక్రమంగా నిర్వహించడానికి కావలసిన వసతులు ఉన్నవే లేనిది అనే విషయాలపై గమనించి ఉన్నత అధికారులకు తెలియచేయాలన్నారు. సెక్టర్ పోలీసు అధికారులు ముందుగా ఆ ప్రాంతాలలో నివసిస్తున్న రౌడీ షీటర్లు వారి జీవన విధానం గురించి పరిశీలన చేయాలని, వారిపై నిఘా ఉంచాలని, సెక్టర్ పోలీసు అధికారులు విధిని నిర్వహించే ప్రాంతాలలో గతంలో ఎలక్షన్ సందర్భంలో ఏమైనా కేసులు నమోదు అవినీతి కేసులలోఉన్న ముద్దాయిలుపై పరిశీలన చేసి వారి నడవడికపై నిఘా ఉంచాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా అదనపు ఎస్పీ అడ్మిన్ ఎంజెవి భాస్కర రావు, ఎస్బి ఇన్స్పెక్టర్ బి.అది ప్రసాద్ ,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

గ్రామ స్వరాజ్యం వైసిపితోనే సాధ్యం

- లబ్దిదారులకు పింఛన్లు అందజేసిన రాజ్యలక్ష్మి, బాలరాజు

టి.నరసాపురం, మేజర్ న్యూస్: గాంధీజీ కలలు కన్న గ్రామ స్వరాజ్యం వైయస్ఆర్సిపి పాలనతోనే సాధ్యం అని ఎమ్మెల్యే తెల్లం బాలరాజు అన్నారు. పెరిగిన పించను పంపిణీ కార్యక్రమం అనంతరం వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి రాజ్యలన్నీ పరిచయ కార్యక్రమం గురువారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన నాలుగున్నర ఏళ్లలో వైసిపి పాలనలో రాష్ట్రంలోని ప్రతి ఇంటికి మేలు జరిగిందన్నారు. డా.వైయస్, సిఎం జగన్ మోహన్రెడ్డి సహకారంతో నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించానన్నారు. ఆరోగ్య కారణాలతో తన భార్య రాజ్యలక్ష్మికి పార్టీ అధినాయకత్వం సీటు కేటాయించిందని, వచ్చే ఎన్నికల్లో ఆమెను గెలిపించాలని కోరారు. తెల్లం రాజ్యలక్ష్మి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, అందుకే మహిళలకు పెద్ద పీట వేశారన్నారు. ఇప్పటి వరకు తన భర్త ఎమ్మెల్యేగా ప్రజలకు సేవలందించారని, ఇకపై ప్రజలకు సేవ చేసే భాగ్యం తనకు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సునంద, ఎంపీపీ డి.లక్ష్మి, జడ్పిటిసి సభ్యుడు సామంతపూడి సూరి బాబు, వైసిపి మండల కన్వీనర్ శ్రీనురాజు,నాయకులు మధు, దేవరపల్లి ముత్తయ్య, స్థానిక గ్రంథాలయం చైర్మన్.నల్లూరి శ్రీనివాస్, అంజిబాబు, తుమ్మూరి శ్రీనివాసరెడ్డి, కన్నం సర్వేశ్వర రావు, అధికసంఖ్యలో వైఎస్ఆర్సిపినాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

టిసిఎస్లో ఉద్యోగాలకు ఎంపికైన చాంబర్స్ విద్యార్థులు

పాలకొల్లు,మేజర్న్యూస్: స్థానికచాంబర్స్ కళాశాలలో 2023-2024 ప్రస్తుతం ఫైనల్ ఇయర్ డిగ్రీ చదువుతున్న విద్యార్థులు ప్రముఖ మల్టీ నేషనల్ కంపెనీ టాటా కన్సల్టెన్సీ సర్వీసెస్ క్యాంపస్ ఇంటర్వ్యూలో ఉద్యోగాలకు 5 మంది ఎంపికయ్యారు, సంవత్సరానికి 2.4 లాక్స్ జీతం గా వీరికి లభించనుందని ప్రిన్సిపాల్ డా.డి వెంకటేశ్వరరావు తెలియజేసారు.మజ్జి తేజశ్రీవిద్య. దొంగ మౌనిక శ్రీ మేక మౌనిక వందరపు నాగ దివ్య జ్యోతి కడలి లాలూ ప్రసాద్ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ కారుమూరి నరసింహారావు మాట్లాడుతూ విద్యార్థులకు క్రమం తప్పకుండా మొదటి సంవత్సరం నుంచి ఇస్తున్నటువంటి క్యాంపస్ రిక్రూట్మెంట్ ట్రైనింగ్ వల్లే ప్రతి సంవత్సరం విద్యార్థులు అత్యధికంగా క్యాంపస్ ఇంటర్వ్యూల్లో ఉద్యోగావకాశాలు పొందుతున్నారని సంతోషం వ్యక్తం చేస్తూ ఇందుకు దోహదపడుతున్న అధ్యాపక సిబ్బందిని అభినందించారు. ఉద్యోగాలకు ఎంపికైన అటువంటి విద్యార్థులను కళాశాల యాజమాన్యం తరపున సెక్రటరీ, కరస్పాండెంట్ కలిదిండి రామరాజు, కళాశాల ట్రెజరర్ జల్లూరి రామలింగేశ్వరరావు, కళాశాల అడ్వైజర్ నందుల సీతారామారావు, కాలేజీ ట్రైనింగ్,ప్లేస్మెంట్ ఆఫీసర్ కే లక్ష్మణ్ రావు, ట్రైనర్ కే. సంతోష్ ప్రసాద్, యడిద్య, కళాశాల అధ్యాపక , అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులను అభినందించారు.

టి.నర్సాపురం సొసైటీ ఎదుట డిపాజిట్ దారుల ఆందోళన

- పెట్రోలు బంకు సాగకుండా కొద్దిసేపు అభ్యంతరం

- అధికారులకు తెలిపి అందరికీ న్యాయం : కార్యదర్శి 'కటకం'

టి.నర్సాపురం మేజర్న్యూస్: టి.నర్సాపురం సొసైటీ డిపాజిట్ దారులు గురువారం సొసైటీ ఎదుట ఆందోళన చేపట్టారు.కొన్ని గంటలపాటు సొసైటీ ఆఫీసు తెరవకుండా,పెట్రోల్బంకుసాగకుండా నిలిపివేశారు .వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన అనుములు సీతారత్నం కు రూ.1 కోటి 50 లక్షలు రావాలని, కన్నం శ్రీను కు రూ. 8 లక్షలు సొసైటీ నుండి రావాలన్నారు. పలివెల రాంబాబు తమకు రూ. 6 లక్షలు ఇవ్వాలని, గడువు ముగిసినా ఇవ్వలేదని ఆవేదన వ్యక్తం చేశారు. నాయుడు వెంకటేశ్వరరావు తమకు రూ.15లక్షలు ఇవ్వాలని విలేకరుల వద్ద మొరపెట్టుకున్నారు. మన్యం వెంకటేశ్వరరావుకు రూ.3 లక్షల ఇవ్వాలని తెల్పారు.ఎస్ కె ఈషా వళికి రూ.2.50లక్షలు ఇవ్వాలని తెలిపారు చిట్టి బొమ్మ శ్రీను తమకు రూ.4.50లక్షలు ఇవ్వాలని తెలిపారు. చిట్టి బొమ్మ శ్రీను మాట్లాడుతూ తన తల్లి హాస్పిటల్లో ఉందని వైద్యం చేయడానికికూడా డబ్బులు లేవని వాపోయారు. పలివెల రాంబాబు మాట్లాడుతూ డిపాజిట్ చేసిన డబ్బులు రాకపోవడంతో తన కూతురు పెళ్లి కూడా ఆగిపోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. రుణాలు తీసుకుని తిరిగి కట్టని వారిపై తక్షణ చర్యలు తీసుకుని డిపాజిట్ దారులకు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు. ఈ విషయంలో సొసైటీ సిబ్బందిగానీఅధికారులుగానీనిమ్మకు నీరెత్తినటుగా తూతూ మంత్రంగా వ్యవహరిస్తున్నా రని డిపాజిట్ దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఆందోళన విషయమై సొసైటీ సిబ్బంది పోలీసులకు ఫిర్యాదు చేయగా వారు వచ్చి తాత్కాలికంగా డిపాజిట్ దారుల ఆందోళనను ఆపివేశారు. అధికారులు మాత్రం దీనిపై స్పష్టమైన హామీ ఎవరికీ ఇవ్వలేదు. గురువారం మాత్రం పదిమంది డిపాజిట్ దారులు మాత్రమే బయటికి వచ్చారు. కానీ వందలాదిమంది డిపాజిట్ దారులు బయటకు రాలేక ఆవేదన చెందుతున్నారు అన్నారు.

ఈ విషయంపై కార్యదర్శి కటకం రాజ శేఖర్ను వివరణ కోరగా అక్టోబర్ నెలాఖరు నుంచి త్రీ వన్ కమిటీ అనేది రావడం లేదని, ఇక్కడ జరిగే అన్ని విషయాలు కూడా ఉన్నతాధికారులకి తెలియపరచి రైతులందరికీ న్యాయం చేస్తామని తెలిపారు.

తపన చౌదరికి కుడి కంటికి స్ట్రోక్

- హైదరాబాద్ కిమ్స్లో అత్యవసర చికిత్స

- ఎవరూ ఆందోళన చెందవద్దని వినతి

హైదరాబాద్/ఏలూరు,మేజర్న్యూస్ : హైదరాబాద్ ఎల్వి ప్రసాద్ కంటి వైద్యుల సూచన మేరకు కిమ్స్లో వైద్యుల పర్యవేక్షనలో చికిత్స పొందుతున్న గారపాటి చౌదరి.సకాలంలో గుర్తించటంతో పెను ప్రమాదం తప్పిందని తెలిపిన వైద్యులు ఏలూరు జిల్లా ప్రజలు, కార్యకర్తలు ఆందోళన చెందవద్దని పత్రిక ప్రకటన విడుదల చేసిన గారపాటి చౌదరి బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారపాటి సీతారామాంజనేయచౌదరి (తపన చౌదరి) అస్వస్థతకి గురయ్యారు. మెదడు నుండి కంటికి వెళ్ళే నాళంలో బ్లాక్(గడ్డ) ఏర్పడటం వల్ల ఆయన కుడికంటికి స్ట్రోక్ వచ్చింది.

ఆనాళం కేవలం కంటికి సంబంధించిందని, మెదడును ప్రభావితం చెయ్యదని అందు వల్ల పెద్దగండం తప్పిందని వైద్యులు తెలిపారు. హైదరాబాద్ ఏల్ వీ ప్రసాద్ కంటి ఆసుపత్రి నుంచీ తదుపరి చికిత్స కోసం కిమ్స్ లో చేరి వైద్యుల పర్యవేక్షణలో ఉన్న గారపాటి చౌదరి గారు ఆసుపత్రి నుండి పత్రిక ప్రకటన విడుదల చేశారు. గత 15 సంవత్సరాలుగా సేవారంగంలో ప్రజాజీవితంలో ఉండటంచేత ఆ ప్రజల ఆశీస్సులవల్లే తనకు పెద్ద గండం తప్పిందన్నారు. తన ఆరోగ్యం గురించి ఆందోళన చెందుతూ ఏలూరు జిల్లాలోని ప్రజలు, భాజపా కార్యకర్తలు వందల సంఖ్యలో తనకి ఫోన్ కాల్స్ చేస్తున్నారని, వాళ్ళెవరూ కంగారు పడాల్సిన అవసరం లేదని చెప్పారు. తనకు రక్తపోటు, మధుమేహం లేనందువల్ల వైద్యుల సూచన మేరకు చికిత్స పూర్తి చేసుకొని జనవరి 10 నుండి అందరికీ అందుబాటులో ఉండి కార్యక్రమాలలో పాల్గొంటానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా తన కోసం ప్రార్థించిన ప్రతీఒక్కరికీ గారపాటి చౌదరి ధన్యవాదాలు తెలియజేశారు.

రేషన్ షాపులపై కేసులు నమోదు చేసిన విజిలెన్స్ అధికారులు

పాలకొల్లు,మేజర్న్యూస్ : పట్టణంలో రీజనల్ విజిలెన్స్ , ఎన్ఫోర్స్మెంట్ అధికారులు బృందం రేషన్ షాపులు తనిఖీ చేసి నాలుగు రేషన్ షాపులు 47.56.58.52 ,ఎండియు. .2,ఎండియు6 వాహనముల నందు కూడా సరుకులలో వ్యత్యాసములు గమనించి వారిపై 6 ఏకేసులు నమోదు చేశారు.సిహెచ్. రంజిత్ కుమార్ విజిలెన్స్ సబ్ ఇన్స్పెక్టర్ సివిల్ సప్లై డిప్యూటీ తహసిల్దార్ ఐతం సత్యనారాయణ పాల్గొన్నారు.

పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఫలితాలకు ప్రణాళిక

డీఈఓ శ్యాంసుందర్ భీమడోలు మండలంలో పర్యటించిన జిల్లా విద్యాధికారి శ్యాంసుందర్

భీమడోలు, మేజర్ న్యూస్ : జిల్లా పరిధిలో త్వరలో నిర్వహించనున్న పదవ తరగతి పరీక్షల్లో నూరు శాతం ఉత్తీర్ణత ,అత్యధిక మార్కుల సాధన లక్ష్యంగా కార్యాచరణ ప్రణాళిక రూపొందించి అమలు చేస్తున్నట్లు జిల్లా విద్యాధికారి, పి .శ్యాంసుందర్ తెలిపారు. గురువారం అయిన భీమడోలు మండలంలో పర్యటించారు. ఈ సందర్భంగా పదవ తరగతి పరీక్షల నిర్వహణ కేంద్రంగా నూతనంగా ఎంపిక చేసిన భీమడోలు శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహణకు గల సదుపాయాలు ,ఇతర అంశాలను పరిశీలించారు. ఆ తరువాత భీమడోలు హైస్కూల్లో నాడు నేడు నిధులతో నిర్మించిన. తరగతి గదుల కాంప్లెక్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో శాసనసభ్యులు పుప్పాల వాసు బాబుతో కలిసి పాల్గొన్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పదవ తరగతి విద్యార్థులను పరీక్షలకు హాజరయ్యేందుకు అన్ని విధాలుగా సంసిద్ధులుగా చేసే క్రమంలో చైతన్య పథం పేర స్టడీ మెటీరియల్ ను అందజేయనున్నట్లు తెలిపారు. జగనన్న గోరుముద్ద పథకం సత్ఫలితాలను ఇస్తుందని, ఆదరణ పొందుతుందని తెలిపారు. ముఖ్యంగా బాలికలకు పౌష్టికాహార లోపం సమస్య . తీరుతుందని అన్నారు పథకం ప్రారంభానికి ముందు జిల్లాలో పౌష్టికాహార లోపంతో ఇబ్బంది పడే బాలికల సంఖ్య 35,000 ఉండగా, పథకం అమలు తర్వాత ఆ సంఖ్య 16 వేలకు తగ్గిందన్నారు జగనన్న విద్యా కానుక నూరు శాతం పంపిణీ చేయడం ,డిజిటల్ విద్యను అమలు చేయటం కొనసాగుతున్నాయన్నారు జిల్లా పరిధిలో వ్యాయామ ఉపాధ్యాయుల కొరత ఉందని ఈ సమస్యను అధికమించేందుకు కొన్నిచోట్ల డిప్టేషన్ విధానాన్ని అమలు చేస్తున్నామన్నారు ఇదే క్రమంలో భీమడోలు హైస్కూల్లో కొనసాగుతున్న వ్యాయామ ఉపాధ్యాయుల సమస్యకు పరిష్కారం దొరుకుతుందని తెలిపారు .జిల్లా పరిధిలో నాడు నేడు నిధులతో 859 పాఠశాలలో నిర్మాణాల ప్రారంభం కాగా వాటిలో 95% భవనాల నిర్మాణాలు పూర్తయ్యాయన్నారు .రానున్న 20 రోజుల్లో ఇతర నిర్మాణాలు పూర్తి కానున్నాయని తెలిపారు.. కార్యక్రమంలో భీమడోలు మండల విద్యాధికారి ఎం.భాస్కర్ కుమార్, హై స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు శ్రీనివాసరావు పాల్గొన్నారు.

మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు అండ

– టిడిపి ఎస్ సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ

ఏలూరు, మేజర్ న్యూస్ : మున్సిపల్ కార్మికుల సమ్మె పరిష్కారం అయ్యేంతవరకు టిడిపి అండగా ఉంటుందని తేదేపా రాష్ట్ర ఉపాధ్యక్షులు జాలా బాలాజీ తెలిపారు. గత రెండు రోజులుగా మున్సిపల్ కార్మికులు చేస్తున్న సమ్మెకు జాలా బాలాజీ పూర్తి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ కరోనా కష్టకాలంలో ప్రాణాలకు తెగించి ప్రజలకు సేవ చేసిన మున్సిపల్ కార్మికుల సమస్యల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించడం అన్యాయం అన్నారు. ఎన్నికల సందర్భంగా జగన్ ఇచ్చిన హామీలకు అనుగుణంగా తక్షణం కాంట్రాక్టు, ఔట్సోర్సింగ్ కార్మికులను క్రమబద్ధీకరించా లని డిమాండ్ చేశారు.మున్సిపల్ కార్మికులకు కనీసం వేతనం రూ.26 వేలు చెల్లించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.

బీసీలకు రాజ్యాధికారం దిశగా టిడిపి

కైకలూరు,మేజర్న్యూస్: కలిదిండి మండలానికి చెందిన టిడిపి నాయకులు జయహో బిసి కార్యక్రమంలో భాగంగా మంగళగిరి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యాలయంలో జరిగిన జయహో బిసి కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి అంద్రాజు శ్రీనివాసరావు జిల్లా బీసీ సెల్ అధ్యక్షులు రెడ్డి శ్రీనివాస చక్రవర్తి జిల్లా సగర సాధికార కమిటీ మెంబర్ పోట్రూ శ్రీనివాసరావు తిరుమల శెట్టి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శిఅంద్రాజు శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న జయహో బిసి కార్యక్రమం లో బీసీలకు రాజ్యాధికారం దిశగా తెలుగుదేశం పార్టీ తీసుకోబోతున్న కార్యక్రమాలను బీసీ రక్షణ చట్టం ద్వారా తెలుగుదేశం ప్రభుత్వం ఏర్పడ్డాక జరగబోవు మేలు గురించి, తదితర విషయాలను తెలియజేశారని అన్నారు

ఏలూరులో పట్టపగలే చుక్కలు చూపిస్తున్న రోడ్లు

అడుగడుగున గుంతలు వాటిపై వెళ్తే విరిగే నడుములు
అన్ని డివిజన్లలో అసలు రోడ్లు సరిగా లేని దుస్థితి
రాత్రిపూట వెళ్లామంటే గమ్యస్థానం ఆసుపత్రి

ఏలూరు కార్పొరేషన్,మేజర్ న్యూస్: ఇతర రాష్ట్రాల, దేశాల నుండి తెలుగువారి ముఖ్య పండుగ సంక్రాంతికి రోడ్డు మార్గం ద్వారా వచ్చే ఏలూరు చుట్టుపక్కల పల్లె టూరి ప్రజలు రోడ్లు గుంతలమయం వలన ఏ ప్రమాదాలు జరుగుతాయోనని భయపడిపోతున్నారు. ఏలూరు నగరంలోనూ,పరిసర ప్రాంతాలలోను రోడ్లన్నీ అడుగడుగునా గుంతలు. వాటిపై వెళ్తే విరిగే నడుములు, పట్ట పగలు వెళ్లాలంటేనే చుక్కలు కనిపించే పరిస్థితులు, అడుగడుగునా గుంతలు పూర్తిగా పాడైపోయిన ఏలూరు నగరం నుండి పల్లెలకు ముఖ్య నగరాలకు వెళ్లే రహదారుల పరిస్థితి. అసలు రోడ్డు ఉందా అనే పరిస్థితి. ఈ రోడ్లపై ఇక రాత్రిపూట గుడ్డి దీపాల వెలుగులో వెళ్ళామంటే గమ్యస్థానం ఆసుపత్రి. ఇది మన ఏలూరులోని రోడ్ల పరిస్థితి ఎటు చూసినా అడుగుకో గుంత పడి, రాళ్ళు తేలి... అత్యంత ప్రమాదకరంగా మారాయి.ఏలూరులోని బిర్లా భవన్ సెంటర్, ఏలూరు నుండి కైకలూరు వెళ్లే పిలాస్ పేట ప్రధాన రహదారి, విజయలక్ష్మి థియేటర్ రోడ్డు, 4 5వ డివిజన్లోని మస్తాన్ మన్యం కాలనీ, విద్యానగర్ లో దారుణంగా అంతర్గత రోడ్లు, ఎమ్మెల్యే ఆళ్ల నాని ఇంటికి వెళ్లే రోడ్డు..ఇలా చెప్పుకుంటూ పోతే ఏలూరు నగరపాలక సంస్థలోని ప్రతి డివిజన్లో అసలు రోడ్లు ఉన్నాయా అనే సందేహం కలుగుతోంది. అత్యంత ప్రమాదకరంగా మారిన ఆ దారుల్లో కొంత దూరం వెళ్తేనే ఒళ్ళు హునమవుతుంది.ఏ కాస్త ఆదమరిచిన గోతుల్లో పడి కాళ్లు, చేతులు విరుగుతున్నాయి. ఇక గర్భిణీలు ఆసుపత్రులకు వెళ్లాలంటే ఏ క్షణం ఏమవుతుందో అని భయపడాల్సిందే. ప్రయాణాల్లో వాహ నాలపై వెళుతూ ప్రజలు నరకం చవిచూస్తున్నారు. ఏలూరు లో ప్రధాన రహదారుల్లో ప్రయాణం ప్రాణాల మీదకు వస్తుంది. కొంతకాలంగా కనీస నిర్వహణ లేక, మరమ్మత్తులకు నోచక, గుంతలైనా మరమ్మత్తులకు నోచుకోక పోవడంతో ఏలూరులోని రోడ్లన్నీ అత్యంత ప్రమాదకరంగా, భయానకంగా మారాయి. వర్షం పడితే ఇక పరిస్థితి అగమ్యమే, ఈ రోడ్ల మీదే వెళ్లే ఆటోలు, ఇతర వాహనాలు అతి తక్కువ సమయంలోనే దెబ్బ తినడంతో వాళ్లకు వచ్చి ఆదాయంలో ఎక్కువ మొత్తం మరమ్మత్తులకే పోతుంది. ఏలూరులోని ఒక ప్రధాన రహదారి కాదు, ఒక డివిజన్ లోని రోడ్లు కాదు, ఏలూరు పరిసర ప్రాంతాల్లో ఎక్కడ చూసినా ఇదే దుస్థితి. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు కానీ అధికారులు కానీ స్పందించి ఏలూరు నగరపాలక సంస్థ పరిసర ప్రాంతాల్లో ఉన్న రోడ్లకు కనీస మరమ్మత్తులు చేస్తారని ప్రజలు కోరుకుంటున్నారు.

సివిల్స్ ర్యాంకర్ కోమలి జైన్‌ను ఆదర్శంగా తీసుకోవాలి

– ఎమ్మెల్యే నిమ్మల

పాలకొల్లు, మేజర్ న్యూస్: పాలకొల్లుకు చెందిన యువతి కోమలి జైన్ ఐఆర్ఎంఎస్ సివిల్స్‌కు సెలెక్ట్ అయింది.ఆల్ ఇండియా లెవెల్ లో సివిల్స్ కు 11 లక్షల మంది ప్రిపేర్ అవ్వగా ఇండియా నుండి 933 మంది అభ్య ర్థులు ఎంపికయ్యారు. వీరిలో ఆంధ్ర ప్రదేశ్ నుండి ఎంపిక అయిన 40 మందిలోకోమలి జైన్ ఒకరు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు కోమలి జైన్ ఇంటికి వెళ్లి సాలువ వేసి సత్కరించి అభినందనలు తెలిపారు.ఆయన మాట్లాడుతూ నేటి యువతీ యువకులు కోమలి జైన్‌ని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థానం అధిరోహించాలన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషు లతో పోటీ పడుతూ ఉన్నత స్థానాల్లో ఉంటున్నారని అందుకు కోమలి జైన్ నిదర్శనం అన్నారు. ఆల్ ఇండియా స్థాయిలో సివిల్స్‌లో ప్రతిభ కనబరచడం పాలకొల్లుకే కాదు రాష్ట్రానికి గర్వకారణం అన్నారు. కోమలి జైన్ మాట్లాడుతూ ఆడపిల్ల అంటే పులి లెక్క అంటూ ఆడపిల్లలను అందరూ తల్లిదండ్రులు చదివించాలన్నారు. నేడు ఆడపిల్లలు ఇష్టపడి చదివితే అనుకున్న లక్ష్యాన్ని సాధించగలమన్నారు. ఈరోజు నాకు జరిగిన సక్సెస్ మీట్ రేపటి రోజు ఆడపిల్లలందరినీ చదివిస్తే వారి సక్సెస్ మీట్‌లో నేను పాల్గొంటానన్నారు. పలువురు కోమలి జైన్ ను అభినందించారు.

తెలుగు మహాసభల ప్రచారంపై చిన్న వెంకన్న ఆలయ రథం

ద్వారక తిరుమల,మేజర్ న్యూస్ : తెలుగు మహాసభ నిమిత్తం రాజమండ్రిలో గైట్ కాలేజీ నందు ప్రచార నిమిత్తం చిన్న వెంకన్న ఆలయ ప్రచార రథాన్ని గురువారం ఉదయం శ్రీ సంతాన వేణుగోపాల జగన్నాథ స్వామి ఆలయం వద్ద ఆలయ సూపర్డెంట్ రమణ రాజు అర్చకులు టెంకాయలను కొట్టి ప్రారంభించారు.

కళాశాల స్థాయిలోనే నవ కల్పనకు బాటలు వేయాలి

తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్: కళాశాల స్థాయిలోనే సరికొత్త ఆలోచనలు అంకురించి నవ కల్పనకు బాటలు వేయాలని ఏపీ నిట్ రీసెర్చ్ అండ్ కన్సల్టెన్సీ అసోసియేట్ డీన్ డాక్టర్ వుద్దంటి సందీప్ సూచించారు. ఏపీ నిట్ ఇంచార్జ్ డైరెక్టర్ డాక్టర్ ఎం.ప్రమోద్ పదోలే ఆధ్వర్యంలో రిజిస్ట్రార్ డాక్టర్ పి.దినేష్ శంకర్ రెడ్డి ఆదేశాలమేరకు ఏలూరులోని ఎన్.ఆర్.ఐ జూనియర్ కళాశాలకు చెందిన 130 మంది విద్యార్థులు గురువారం నిట్ ప్రాంగణాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన సమావేశంలో సందీప్ మాట్లాడుతూ కష్టపడి చదివిన వారికి తగిన గుర్తింపు, ప్రతిఫలం తప్పనిసరిగా లభిస్తుందని చెప్పారు. భారత దేశ ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో మరింతగా పెంచాల్సిన బాధ్యత యువతరానిదేనని, లక్ష్య సాధనకు ఓ ప్రణాళిక ప్రకారం ముందుకుసాగి గెలుపు తలుపులు తట్టాలని సూచించారు. సైన్స్, సాంకేతికత, ఇంజనీరింగ్, గణితం వంటి స్టెమ్ కోర్సులపై దృష్టిసారించాలన్నారు. విద్యార్థులు చిన్నతనం నుంచే కోడింగ్ నేర్చుకుంటే సృజనాత్మక తార్కికశక్తి, కంప్యూటర్ నైపుణ్యాలు పెరుగుతాయన్నారు. కృత్రిమ మేధస్సు, మిషన్ లెర్నింగ్, ఇంటర్నెట్ అఫ్ థింగ్స్, బ్లాక్ చెయిన్ టెక్నాలజీ, రోబోటిక్స్ బిగ్ డేటా ఎనాలిటిక్స్ , క్వాంటం కంప్యూటింగ్, 3%ఎ% ప్రింటింగ్ లను నవయుగ వైతాళిక సాంకేతికతలగా పరిగణిస్తారని తెలిపారు. ఈ నూతన సాంకేతికతలపై ఎవరైతే లోతైన అవగాహనను పెంచు కుని పట్టు సాధిస్తారో వారు ఉన్నత శిఖరాలను చేరుకుంటారని, విద్యార్థులు ఆ దిశగా కృషి చేయాలని వివరించారు. విద్యార్థుల సందేహాలను నివృత్తి చేశారు. ఈ కార్యక్రమంలో నిట్ ఆచార్యులు డాక్టర్ పి.శంకర్, ఎన్.ఆర్.ఐ కళాశాల అధ్యాపకులు మురళి కృష్ణ, శైలు, మానస, రామాంజనేయులు, రాంప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా హీల్ క్యాంపస్‌లో ప్రపంచ బ్రెయిలీ లిపి దినోత్సవం

ఆగిరిపల్లి మేజర్న్యూస్: మండలంలోని తోటపల్లి గ్రామ శివారులో గల హీల్ పాఠశాల ఆవరణలో అంధుల బంధువు డా. లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భముగా హీల్ ఆవరణలో నిర్వహించిన ఫణింద్ర చుండూరి ఇన్స్టిట్యూట్ ఫర్ విజువల్లీ ఛాలెంజ్డ్ చీఫ్ ఇన్స్ట్రక్టర్ సుఖవాసి రష్మంత్ మాట్లాడుతూ స్పర్శతో అక్షరాలను గుర్తించే విధానాన్ని కనిపెట్టుట ద్వారా, అంధులు కూడా సకల విద్యలను అభ్యసించుటకు దారి చూపిన మార్గదర్శకుడు డా. లూయిస్ బ్రెయిలీ అన్నారు. హీల్ ప్రిన్సిపాల్ బి. సాయి బాబు మాట్లాడుతూ, హీల్ ప్రాంగణలో నిర్వహించబడుచున్న అంధుల పాఠశాలలో 33మంది అంధ విద్యార్థులు వివిధ కోర్సులు నేర్చుకుం టున్నారన్నారు. వివిధ విభాగాలలో ప్రతిభ కనబరచిన ఆంధ విద్యార్థినీ,విద్యార్థులను హీల్ వ్యవస్థాపక అధ్యక్షులు డా. కోనేరు సత్య ప్రసాద్, సిఈఓ కూర పాటి అజయ్ కుమార్, హీల్ అంధ పాఠశాలఇంచార్జి కె.అబ్రహం పాల్గొని అభినందించారు.

అగ్ని బాధిత కుటుంబానికి అండగా నిలిచిన బొలిశెట్టి

తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ తాడేపల్లిగూడెం నియోజకవర్గం రూరల్ మండలం పుల్లయ్య గూడెం గ్రామంలో పెద మూర్తి ముసలయ్య ఇల్లు గ్యాస్ బండ పేలి దగ్ధమైంది, సంఘటన తెలిసిన వెంటనే తాడేపల్లిగూడెం నియోజకవర్గం జనసేన పార్టీ ఇంచార్జ్ రాష్ట్ర నాయకులు శ్రీ బొలిశెట్టి శ్రీనివాస్ సంఘటా స్థలానికి చేరుకుని బాధితులకు నెలకు సరిపడా నిత్యవసర సరుకులు, వస్త్రాలు, దుప్పట్లు, 10 వేల రూపాయలు సహాయం అందచేశి ప్రభుత్వం వెంటనే ఈ కుటుంబాన్ని ఆదుకోవాలని జనసేన పార్టీ తరపున డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తాడేపల్లిగూడెం మండల అధ్యక్షులు అడపా ప్రసాద్ , అడ్డగర్ర సూరి, పుల్లయ్య గూడెం ఆకుల శ్రీను, బద్దిరెడ్డి వాసు, గంగాధర్, పండు మరియు జనసేన నాయకులు జన సైనికులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను నూరు శాతం అమలు చేసిన జగన్

ఎమ్మెల్యే డిఎన్ఆర్, ఎమ్మెల్సీ జయ మంగళ

కైకలూరు,మేజర్న్యూస్: దేశ చరిత్రలోనే ఏ రాష్ట్ర ముఖ్యమంత్రులు చెయ్యలేని విధంగా ఇచ్చిన హామీను 100శాతం అమలు చేస్తూ ఈ రోజు 3000 రూపాయలు వరకు పెన్షన్ పెంచి దాదాపు 66 లక్షల మందికి ప్రతి నెల పెన్షన్లు అందిస్తున్నారని, అలాగే గత ప్రభుత్వం లో పెన్షన్ల కోసం పడిగాపులు పడి ఎక్కడో ఉన్నా కార్యాలయం చుట్టూ తిరిగిన ఆ విధానాలకు మన ప్రభుత్వానికి ఉన్నా ప్రధాన తేడా అని శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు పేర్కొన్నారు. గురువారం కైకలూరులోని ఎంపీడీవో కార్యాలయం నందు జరిగిన పెన్షన్ పెంపు, నూతన వైయస్ఆర్ పెన్షన్ కానుకలను లబ్ధిదారులకు పంపిణి చేసే కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా శాసన సభ్యులు దూలం నాగేశ్వరరావు , శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ పాల్గొని 154 మందికి కొత్త పెన్షన్లను లబ్ధిదారులులకు పంపిణి చేశారు. శాసన మండలి సభ్యులు జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ జగన్ అదిస్తున్న సంక్షేమ కార్యక్రమములను వివరించారు గత ప్రభుత్వంలో జన్మభూమి కమిటీల పేరుతో కార్యాలయల చుట్టూ తిరిగిన అవ్వనివి ఇప్పుడు మీ చుట్టూ వాలంటీర్లు తిరిగి మీకు సంక్షేమ పథకాలు అందిస్తున్నారని తెలియచేశారు.

ఈ కార్యక్రమం ఎంపీపీ అడవి వెంకట కృష్ణ మోహన్, జిల్లా సంయుక్త కార్యదర్శి మహ్మద్ జహీర్, మండల పార్టీ అధ్యక్షులు భట్రాజు శివాజీ, సర్పంచ్ దానం మేరీ నవరత్న కుమారి, ఎంపీటీసీ మంగినేని రామకృష్ణ, మండల కో ఆప్షన్ సభ్యులు సోమల శ్యామ్ సుందర్, ఎమ్మార్వో, ఎంపీడీవో, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఆశా సిబ్బంది, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నామినేషన్లు ఓట్ల లెక్కింపు, ఫలితాలు వెల్లడి వరకు యాప్‌లు కీలకం

– శిక్షణా కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి : డిఆర్ఓ

భీమవరం, మేజర్ న్యూస్ : సాధారణ ఎన్నికలలో భాగంగా ఐటీ అప్లికేషన్స్ పై అధికారులు, సిబ్బందికి పూర్తి అవగాహన కలిగి ఉండాలని జిల్లా రెవెన్యూ అధికారి బి శివన్నారాయణ రెడ్డి తెలిపారు.గురువారం జిల్లా కలెక్టరేటు స్పందన సమావేశ మందిరంలో సాధారణ ఎన్నికలు –2024, ఐటీ అప్లికేషన్స్ పై ఎన్నికల ఆర్వోస్ , ఇర్వోస్, డిప్యూటీ తహశీల్దార్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, నియోజవర్గ స్థాయి ట్రైనర్లకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి జిల్లా రెవిన్యూ అధికారి బి.శివన్నారాయణ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా రెవిన్యూ అధికారి మాట్లాడుతూ సాధారణ ఎన్నికల నిర్వహణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి ఎన్నికల కమీషన్ మార్గదర్శకాలు ఖచ్చితంగా పాటించాల్సి ఉందన్నారు. ఎన్నికల్లో భాగంగా ఐటి అప్లికేషన్ పై ప్రతి ఒక్కరికీ అవగాహన కలిగి ఉండాలన్నారు. ఎన్నికలలో సాంకేతిక పరిజ్ఞానం, మొబైల్ యాప్, వెబ్సైట్ లపైన శిక్షణ ఇచ్చారు. ఎన్ కోర్, సువిధా , సివిజిల్, కేవైసీ, ఈవీఎం మేనేజ్మెంట్ సిస్టం, సాక్ష్యం మొదలైన మొబైల్ యాప్, వెబ్సైట్ యాప్ల గురించి విపులంగా వివరించారు. నామినేషన్లు ప్రక్రియ నుండి లెక్కింపు, ఫలితాలు వెల్లడి వరకు మొబైల్ యాప్‌లు, వెబ్సైట్‌ల పాత్ర కీలకం అన్నారు. ఎన్నికల్లో భాగంగా మనకు మూడు రకాలు పరిశీలకులు ఉంటారని, సాధారణ పరిశీలకులు, వ్యయ పరిశీలకులు, పోలీసు పరిశీలకులు అని ఆయన వివరించారు. నామినేషన్లు ,పోలింగు, లెక్కింపు, ఫలితాలు వెల్లడి తదితర అంశాలను పవర్ పాయింట్ ప్రాజెక్టు ద్వారా వివరించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు యం అచ్యుత అంబరీష్, కె శ్రీనివాసులు రాజు, కె చెన్నయ్య, డిప్యూటీ ట్రైనీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్,జిల్లా వార్డు, గ్రామ సచివాలయాలు అధికారి కెసిహెచ్ అప్పారావు,జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికే మల్లిఖార్జున రావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జెడ్ వెంకటేశ్వర రావు, జిల్లా హార్టికల్చర్ అధికారి ఏ దుర్గేష్, డ్వామా పిడి యస్టివి రాజేశ్వర రావు, డియార్డీఏ పిడి యన్ వియస్ ప్రసాద యాదవ్, వివిధ శాఖల ఎన్నికల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతి వేడుకలు

– దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు అందజేసిన జెసి

ఏలూరు, మేజర్ న్యూస్ : దివ్యాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తోందని జిల్లాజాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు.గురువారం దృష్టి లోపం గల వారికి ప్రత్యేక లిపి ప్రదాత సర్ లూయిస్ బ్రెయిలీ 215వ జయంతి సందర్భంగా స్థానిక గిరిజన్ భవన్‌లో నిర్వహించిన కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ లూయిస్ బ్రెయిలీ వైకల్యాన్ని జయించి, అనుకున్న లక్ష్యాన్ని సాధించిన మహనీయుడని కొనియాడారు. దివ్యాంగులైన వారు సమాజంలో అందరితో సమానులేనని పేర్కొన్నారు.ఏలూరు జిల్లాలో 34 వేల 276 మంది దివ్యాంగులు ప్రతినెలా రూ. 10.28 కోట్లు పెన్షన్లుగా అందిస్తున్నామన్నారు.తొలుతలూయిస్బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లాలోని దృష్టిలోపం కలిగిన సుమారు 250 మంది దివ్యాంగులు దాదాపు 250 మంది ఈ వేడుకలకు హాజరయ్యారు. ఈ సందర్భంగా దృష్టి లోపం కలిగిన దివ్యాంగులచే కేక్ కటింగ్ చేశారు.ఈ సందర్భంగా అర్హత కలిగిన దృష్టి లోపం కలిగిన దివ్యాంగులకు ల్యాప్ టాప్‌లు జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి,జిల్లా రెవెన్యూ అధికారి యం. వెంకటేశ్వర్లు చేతుల మీదగా ఉచితంగా పంపిణీ చేశారు. అదే విధంగా లూయిస్ బ్రెయిలీ జయంతి సందర్భంగా 15 మంది దృష్టి లోపం కలిగిన దివ్యాంగులకు వారి సేవలకు గుర్తింపుగా వారిని సత్కరించి ప్రశంసా పత్రాలు అందజేశారు.ఈకార్యక్రమంలో దివ్యాంగుల సంక్షేమ శాఖఆర్.మణీ,దివ్యాంగులసంక్షేమఅసోసియేషన్తరపున జి.డి.వి.ఎస్. వీరభద్ర రావు, గడియన్ కుందేటి జయరాజ్ తదితర సంఘాలు, స్వచ్ఛంద సేవా సంస్థల తరపున శ్రీనివాస రెడ్డి, ప్రిన్సిపాల్, పరివర్తన్ స్కూల్,హెన్రీడొమినిక్, జి.కరుణోదయ స్కూల్ తదితరులు పాల్గొన్నారు.

9,10,11 తేదీలలో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు

– రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు

ఏలూరు, మేజర్న్యూస్: ఈనెల 9,10,11 తేదీల్లో జరిగే జరిగే సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు, జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సు జయప్రదం చేయాని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి.శ్రీనివాసరావు విజ్ఞప్తి ఏలూరులో తొలిసారిగా జరిగే సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు, ఏలూరు జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సును జయప్రదం చేసేందుకు ఏలూరు ప్రజలు సహాయ, సహకారాలు అందించాలనిసిపి ఎంరాష్ట్రకార్యదర్శి వి.శ్రీనివాస రావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం పవర్‌పేటలో గల సిపిఎం జిల్లా కార్యాలయం (ఉద్దరాజు రామం భవనం) లో ఏర్పాటు చేసిన పత్రికా విలేఖర్ల సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఏలూరులో తొలిసారిగా జనవరి 9,10,11తేదీల్లో సిపిఎం రాష్ట్ర కమిటీ సమావేశాలు జరుగుతున్నట్లు తెలిపారు. జనవరి 10,11 తేదీల్లో జరిగే సిపిఎం రాష్ట్ర సమావేశాల్లో కేంద్ర కమిటీ సభ్యులుబి.వి. రాఘవులు, కామ్రేడ్ ఎం.ఎ.బేబి పాల్గొంటారన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుండి ప్రతినిధులు హాజరవుతారన్నారు. ఈ సమావేశాల్లో బిజెపిని, దాని మిత్ర పక్షాలను ఓడించడం, వామపక్ష శక్తుల ఐక్యత, సిపిఎం స్వతంత్ర విధానం, రానున్న ఎన్నికల్లో సిపిఎం అనుసరించాల్సిన ఎత్తుగడలు తదితర అంశాలపై లోతైన చర్చలు జరుగుతాయన్నారు. ప్రజల సమస్యలపై పలు తీర్మానాలు చేస్తారని తెలిపారు. అంగన్వాడీ, మున్సిపల్, ఇతర ఉద్యోగ, కార్మికుల సమస్యలు రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలి. రాష్ట్రానికి ద్రోహంచేసిన బిజెపిని ప్రజలు తరిమికొట్టాలి. అంగన్వాడీ, మున్సిపల్, సర్వశిక్షాఅభియాన్, వాలంటీర్లు,ఉపాధ్యాయులు, న్యాయ వాదులు పోరాటాలకు సిపిఎంపార్టీపూర్తిమద్దతును తెలుపుతుందన్నారు. వీరంతా 2019 ఎన్నికల్లో జగన్ పాదయాత్ర సందర్భంగా ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని కోరుతున్నారని, వాటి విషయమై సానుకూలంగా స్పందించే టైమ్ కూడా ఈ ప్రభుత్వం, ముఖ్యమంత్రికి లేకపోవడం శోచనీయమన్నారు.సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎ.రవి, మాట్లాడుతూ ఈ సందర్భంగానే 9వ తేదీన ఉదయం 11 గంటలకు ఆర్.ఆర్.పేటలో గల శ్రీ కాశీవిశ్వేశ్వర కళ్యాణమండపంలో ఏలూరుజిల్లా సమగ్రాభివృద్ధి పేరుతో జరుగే సదస్సులో పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

జిల్లాలో ఉన్న వనరులు, అవకాశాలు, వ్యవసాయం, పారిశ్రామిక, సేవా రంగాల్లో అభివృద్ధికి కార్యాచరణ ప్రణాళిక విడుదలచేస్తామని చెప్పారు. జిల్లా సమగ్రాభివృద్ధి సదస్సుకు ఎం.ఎల్.సి.లు శ్రీ కె. లక్ష్మణరావు, శ్రీ.ఐవి.వెంకటేశ్వరావు, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు, రాష్ట్ర నాయకులు, జిల్లా ప్రముఖులు, మేధావులు పాల్గొని తమ అభిప్రాయలు,సలహాలు అందచేస్తారన్నారు ఈ పత్రికా విలేఖర్ల సమావేశంలో ఏలూరు నగర కార్యదర్శి పి. కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన భాగవత సప్తాహ యజ్ఞము

గణపవరం, మేజర్ న్యూస్: పశ్చిమగోదావరి జిల్లా గణపవరం మండలం కేశవరం గ్రామంలో ఈ రాజ్యలక్ష్మి సమేత వేణుగోపాల స్వామి ఆలయంలో గత ఏడు రోజులుగా నిర్వహించిన భాగవత సప్తాహ యజ్ఞము నేటితో ముగిసింది. శ్రీపాద శ్రీరామచంద్రమూర్తి వారి నేతృత్వంలో డిసెంబర్ 28వ తేదీన మొదలైన ఈ సప్తాహ యజ్ఞంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. యజ్ఞం అనంతరం శ్రీ రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ కొంపెల్ల శివ సుబ్రహ్మణ్య శర్మ భాగవతం ప్రవచనం చేసి, అనంతరం కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. భాగవతా సుదానిది అనే బిరుదును ప్రదానం చేసి సువర్ణ సహిత కంకణాన్ని శివ సుబ్రహ్మణ్య శర్మ వారికి అలంకరించారు. అన్నదాన కార్యక్రమంలో సుమారు 2500 మంది భక్తులు పాల్గొన్నారు. భక్తులకు ఏ విధమైన అసౌకర్యాలు కలగకుండా నిర్వాహకులు తగు జాగ్రత్తలు తీసుకున్నారు.

జగన్‌కు మరో ఛాన్స్ ఇచ్చి మోసపోవద్దు

ఏలూరు టిడిపి ఇంచార్జ్ బడేటి చంటి

ఏలూరు,మేజర్ న్యూస్:ఒక్క ఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్రాన్ని నాశనం చేసిన జగన్‌కు మరో ఛాన్స్ ఇస్తే సర్వనాశనం చేస్తారని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జ్ బడేటి చంటి హెచ్చరించారు. ఏలూరు 44వ డివిజన్ పరిధిలోని గన్ బజారు జెండా చెట్టు దగ్గర నుండి గురువారం ప్రారంభమైన సంకల్ప యాత్రలో బడేటి చంటి పాల్గొన్నారు. ప్రతి ఇంటికీ వెళ్ళి టీడీపీ మినీ మేనిఫెస్టోను వివరించి, టీడీపీకి మద్దతు తెలపాలని కోరారు. అలాగే గడచిన నాలుగున్నరేళ్ళలో వైసీపీ పాలనలో ప్రజలకు జరుగుతున్న అన్యాయాన్ని వివరించారు. ప్రజా సమస్యలను తెలుసుకున్నారు. అన్నిచోట్లా బడేటి చంటికి ప్రజలు అపూర్వ స్వాగ

'గ్రంథి'కి ఘన నివాళులు

భీమవరం,మేజర్ న్యూస్ : మున్సిపల్ మాజీ చైర్మన్, దివంగత ప్రజా నాయకుడు గ్రంథి వెంకటేశ్వరరావు (జివిఆర్) ద్వితీయ వర్ధంతి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వైసిపి నాయకులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముందుగా జివిఆర్ విగ్రహానికి ఆయన తనయుడు, రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంథి శ్రీనివాస్ పూలమాలలువేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాయకులు తిరుమాని ఏడుకొండలు,తోట భోగయ్య, కోడే యుగంధర్, గూడూరి ఉమాబాల తదితరులు మాట్లాడుతూ జివిఆర్ భీమవరం మున్సిపల్ చైర్మన్ గా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ముక్కు సూటిగా మాట్లాడుతూ ప్రజల చేత ప్రజా నాయకుడిగా పేరు తెచ్చుకున్న జివిఆర్ రాజకీయంగా ఎంతో మందికి ఆదర్శంగా నిలవడంతో పాటుగా, అనేకమందికి రాజకీయ బిక్ష పెట్టారని అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, జడ్పిటిసి కాంద్రేగుల నరసింహారావు, నందమూరి ఆంజనేయులు, నల్లం రాంబాబు, ముద్దల కరుణ్ కుమార్ పాలవెల్లి మంగతదితరులు పాల్గొన్నారు.

పెన్షన్ కానుక ఇచ్చి మాట నిలబెట్టుకున్న సీఎం జగన్

పాలకొల్లు, మేజర్ న్యూస్: రాష్ట్ర ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలతో వై ఎస్సార్ పెన్షన్ కానుక ఇచ్చిన మాట నిలబెట్టుకున్నా ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఇక నుంచి 2750,వున్న పెన్షన్ 3 వేలు చేసి గురువారం రాజీవనగర్ లో పాలకొల్లు నియోజకవర్గ వైసిపి ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు చేతుల మీదుగా అందజేస్తారు. ఈ కార్యక్రమంలో డీసీఎంస్ చైర్మన్ యడ్ల తాతాజీ పాలకొల్లు ఏఎంసి చైర్మన్సాల నరసయ్య , టౌన్ జెసిఎస్ కన్వీనర్ మోర్త గిరీష్ , సోషల్ మీడియా కన్వీనర్ బాకూరి నిరంజన్ , జిల్లా యువజన విభాగ అధ్యక్షులు పెచ్చేటి కృష్ణాజి , విరస్వామి ,దేవస్థానం చైర్మన్లు జోగి వెంకటేశ్వరరావు , నంబూరి గంగా పవన్ , జోగాడ ఉమామహేశ్వరరావు ,గవర బుజ్జి వైసీపీ ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

రాష్ట్ర చరిత్రలో విఫలమైన ప్రభుత్వం వైసిపి

టిడిపి ఇన్చార్జి ముద్దరబోయిన

ఆగిరిపల్లి,మేజర్ న్యూస్: రాష్ట్ర చరిత్రలో విఫలమైన ప్రభుత్వం ఏదైనా ఉంది అంటే, అది వైసిపి ప్రభుత్వమేనని నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్,మాజీ శాసనసభ్యులు ముద్దరబోయిన వెంకటేశ్వరరావు అన్నారు. ఆగిరిపల్లి మండలం అమ్మవారిగూడెం గ్రామంలో గురువారం బాబు ష్యూరిటి – భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాల్లో ముద్దరబోయిన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిపాలన చేతకాకపోతే,సలహాలు తీసుకొని మెరుగైన పాలన అందించడం చూసామని, నిర్మాణాత్మకమైన ప్రతిపక్షంగా తెలుగుదేశం పార్టీ దాదాపు మూడు సంవత్సరాల పాటు రాష్ట్ర అభివృద్ధికై ఎదురు చూసిందని,సలహాదారులు అయితే పెరిగారు గాని, రాష్ట్ర ప్రభుత్వ పనితీరు మాత్రం మారలేదని,ఈ దద్దమ్మ ముఖ్యమంత్రి చేతకాని రాష్ట్రం భ్రష్టు పట్టిందని . కార్పొరేషన్లు విభజిస్తే ఉపాధి అవకాశాలు రావన్న సంగతి కూడా ఈ ముఖ్యమంత్రి కి తెలియదని తెలిపారు.ప్రతి కులానికి ఒక కార్పొరేషన్ ఇచ్చామని,రాజకీయ నిరుద్యోగులకు పదవులు ఇచ్చారు. ఇప్పుడు ఆ డైరెక్టర్లు తాము ఏం చేశామో చెప్పుకోలేక మదన పడుతున్నారని,ఏ ఒక్కరికి ఉపాధి రాలేదని,కార్పొరేషన్ రుణాలు ఇవ్వలేదని,మరెందుకు ఆ కార్పొరేషన్లు బడుగు బలహీన వర్గాలను మభ్యపెట్టేందుకా, నూజివీడు ఏఎంసీ చైర్మన్ పదవి ఎస్సీలకు రిజర్వ్ చేస్తే ఇప్పటికీ స్థానిక నాయకత్వం ఏఎంసీ చైర్మన్ ను ఎంపిక చేయలేదని, అంటే తమకు పోటీగా ఎస్సీలు ఎదుగుతారని, ఇక్కడి శాసనసభ్యునికి భయమా, మరి ఎందుకు ఇవ్వలేదని,ఇప్పుడు ఇచ్చిన ఎన్నికల కోడ్ తో ఏఎంసి చైర్మన్గా ఎన్నికైన వారు రైతులకు ఏమి చేయలేరని,పరిస్థితి గత ప్రభుత్వంలో ఎస్సీ కాలనీల అభివృద్ధికి సబ్ ప్లాన్ నిధుల ద్వారా అనేక కోట్ల రూపాయలను ఖర్చు పెట్టామని, మరి వైసిపి ప్రభుత్వం వచ్చాక ఏ అభివృద్ధి కార్యక్రమాలు జరిగాయో, ఈ ప్రభుత్వ పెద్దలు చెప్పగలరాఅని అడిగారు.భవిష్యత్తుకు భరోసాకు భయపడి దుష్ప్రచారం చేస్తున్నారని,తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు ప్రజల అవసరాలను తెలుసుకునేందుకు బాబు ష్యూరిటి భవిష్యత్తుకు

గ్యారెంటీ కార్యక్రమాన్ని చేపట్టి,ప్రజల నుంచి నేరుగా సమస్యలు తెలుసుకోవడంతోపాటు,ఓటరు నమోదులో అక్రమాలు జరగకుండా, నేరుగా ఆన్లైన్లో చర్యలు చేపడుతున్నారని తెలిపారు.దీంతో వైసిపి స్థానిక నియోజకవర్గ నాయకత్వానికి భయం పట్టుకుందని,తాము ఎక్కడ ఓడిపోతామనే భయంతో భవిష్యత్తు గ్యారంటీ ఆన్లైన్ కార్యక్రమం పై దుష్ప్రచారం ప్రారంభించారని పేర్కొన్నారు. ఓటీపీలు చెప్పొద్దంటూ స్థానిక ఎమ్మెల్యే సభల్లో మాట్లాడడం ఆయన ఓటమి కి,భయానికి నిదర్శనంమని,గ్రామాలలో కూడా ఇదే ప్రచారం చేస్తున్నారు, తెలుగుదేశం పార్టీ నాయకులు బూత్ ఇన్చార్జిలో నేరుగా ప్రజల వద్దకు వచ్చి గ్యారెంటీ కార్డులను అందిస్తున్నారు. ఈ విషయంలో ఎవరు భయపడాల్సిన అవసరం లేదని,దుష్ప్రచారం చేస్తే వారిని ఎదుర్కోవ దానికి ప్రతి కార్యకర్త, ప్రతి తెలుగుదేశం పార్టీ నాయకుడు సిద్ధంగా ఉన్నామని, మంచి, చెడులు తెలుసుకొని మాట్లాడాలని,గౌరవంగా చెబుతున్నాంమని,లేకపోతే మాటకు మాట, చేతకు చేతతో సమాధానం చెప్పాల్సి ఉంటుందని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జలసూత్రం కొండలరావు, వడ్లమణి గ్రామ సర్పంచ్ జలసూత్రం వంశి కృష్ణ, మాజీ ఎంపిటిసి అప్పికట్ల నాగేశ్వరావు, మండల క్లస్టర్ ఇంచార్జ్ జె రాజశేఖర్, మాజీ సర్పంచులు గరికముక్కు దావీదు, నీలపాల రమేష్, మండల తెలుగు యువత అధ్యక్షుడు గోళ్ళ రాజు,మండల, గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

మోకాళ్లపై నిలబడి అంగన్‌వాడీల నిరసన

పెదపాడు, మేజర్ న్యూస్ : తమ న్యాయమైన డిమాండ్ల పరిష్కారం కోసం అంగన్వాడీలు చేపట్టిన సమ్మె పెదపాడులో 24 వ రోజు కొనసాగింది. అంగన్వాడీల పట్ల రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్య ధోరణికి నిరసనగా స్థానిక బస్టాండ్ సెంటర్లోని సమ్మె దీక్షా శిబిరంలో మోకాళ్ళపై నిల్చుని అంగన్వాడీలు నిరసన వ్యక్తం చేశారు.కనీస వేతనాలు ఇవ్వాలంటూ పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ పెదపాడు ప్రాజెక్టు అధ్యక్షురాలు ఎస్. తిరుపతమ్మ మాట్లాడుతూ అంగన్వాడీలకు ఇచ్చిన హామీలను జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనేకసార్లు విజ్ఞప్తులు ఆందోళనలు చేసిన తర్వాత కూడా ప్రభుత్వం స్పందించకపోవడంతో అనివార్యంగా సమ్మె చేయాల్సి వస్తోందన్నారు. సమ్మెను విచ్ఛిన్నం చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం, అధికారులు కుట్రలు చేయడం మానుకోవాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సానుకూలంగా స్పందించి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలని కోరారు.అంగన్వాడి హెల్పర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు కే.శారద, నాయకులు సీతామహాలక్ష్మి, శ్రీ కుమారి, దుర్గ, దేవమణి, వినీల, నాగలక్ష్మి, శివ లీల పాల్గొన్నారు. సిపిఎం నాయకులు షేక్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంట పెద్ద కొడుకుగా జగన్మోహన్ రెడ్డి

ఏలూరు, మేజర్న్యూస్ : స్థానిక 43వ డివిజన్ కొత్తపేటలో నిరుపేద కుటుంబాల్లో మా కుమారుడు అంటూ, వృద్ధుల ందరూ ముఖ్యమంత్రి తమ పెద్ద కొడుకుగా భావించామంటూ వ్యాఖ్యానించారు. జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకుఏలూరుశాసన సభ్యులు ఆళ్లనాని ఏలూరు నియోజవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని పలువురు పేర్కొన్నారు..ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, వృద్ధులు, వికలాంగులు పాల్గొని జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పువ్వులతో, పాలతో అభిషేకం జరిపించారు. డివిజన్ కార్పొరేటర్ జనపరెడ్డి కనక రాజేశ్వరి కృష్ణ మాట్లాడుతూ సీఎం సార్ చేపట్టిన నవరత్నాలు అన్నీ కూడాచెప్పినదిచెప్పినట్టుగా నిర్వహించినందుకు ఇంత ప్రజా ఆదరణ లభించింది అని అన్నారు. డివిజన్ వైయస్సార్ సిపి అధ్యక్షులు వెల్లంకి రాజు మాట్లాడుతూ ఎవరు ఎన్ని ఇబ్బందులు పెట్టినప్పటికీ కూడా పేదలందరకు మంచి జరగాలి ఉద్దేశంతో పెన్షన్, ఇతర సర్టిఫికెట్లు వాలంటరీ సిబ్బందితో వారి వారి ఇంటికెళ్లి అందించి అందరి దీవెనలు ,మనలను పొందుతున్నారని అన్నారు. డివిజన్ నాయకులు రిజ్వాన్, సన్నీ, గొంతిన రామకృష్ణ ,నక్క నాగేశ్వరరావు, భావిశెట్టి కేశవ, భావి శెట్టి వారి వీధి గృహ సారథి లంకలపల్లి లక్ష్మి, శ్రీధర్, వనమాడి కృష్ణ, సృజన కుమార్ ,సంపంగి కిరణ్ కుమార్,శేఖర్, ప్రసాద్, ఉదయ్, పాల్గొన్నారు.

పింఛన్ పంపిణీ ప్రారంభించిన ఎమ్మెల్యే వాసుబాబు

భీమడోలు, మేజర్ న్యూస్ : భారతదేశంలో మూడువేల రూపాయల పింఛన్ ఇచ్చిన ఏకైక నాయకుడు వైఎస్ జగన్ అని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు.గురువారం భీమడోలు హైస్కూల్ ఆవరణలో మండలానికి చెందిన 9036మంది లబ్దిదారులకు పెరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే వాసుబాబు లాంఛనంగా ప్రారంభించారు. ఈమేరకు పెరిగిన పింఛన్ ను లబ్దిదారులకు ఎమ్మెల్యే వాసుబాబు స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ సీఎం జగన్ఇచ్చిన ఇచ్చిన హామీ ప్రకారం పింఛన్ ను పెంచి ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ కనుమాల రామయ్య, జడ్పీటీసీ తుమ్మగుంట భవాని రంగా, సర్పంచ్ సునీతా మాన్ సింగ్, గుడివాడ నాగగౌతమి, వెజ్జు బాలాజీ నాయుడు, దాయం సుజాత, వేపూరి నాగదీపిక, ఏఎంసి చైర్మన్ ఇంజెటి నీలిమాజూనియర్, తహసీల్దార్ ఇందిరాగాంధీ, ఎంపీడీవో పద్మావతిదేవి తదితరులు పాల్గొన్నారు.

చాట్రాయి మండల తహసిల్దార్ హఠాన్మరణం

చాట్రాయి/ముసునూరు, మేజర్ న్యూస్: నూజివీడు నియోజకవర్గ పరిధిలోని చాట్రాయి మండల తహసిల్దార్ చిట్టిపోతుల విశ్వనాధరావు(54) గురువారం గుండెపోటుతో హఠాత్తుగా మృతి చెందారు. విస్సన్నపేటలో నివాసం ఉంటున్న తహసిల్దార్ విశ్వనాధరావుకు ఉదయం చాతిలో నొప్పి రావడంతో 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో వారు వచ్చి ఆయనను ఆసుపత్రికి తరలించారు. మార్గమధ్యలో ప్రథమ చికిత్స ద్వారా బతికించే ప్రయత్నం చేశారు. ఆసుపత్రికి చేరుకోగానే అప్పటికే ఆయన మృతి చెందినట్లు వైద్యులు నిర్ధారించారు. ఈ హఠాత్ పరిణామానికి జిల్లాలోని ఉన్నతాధికారులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. క్రిందటి రోజు సాయంత్రం వేళ వీడియో కాన్ఫరెన్స్ లో మండల ప్రగతిపై ఉన్నతాధికారులతో హుషారుగా పాల్గొన్నట్లు పలువురు అధికారులు తెలియచేస్తున్నారు. మృతునికి భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. తాసిల్దార్ విశ్వనాధరావు సతీమణి సుశీల ఎన్టీఆర్ జిల్లా ఆడిట్ ఆఫీసులో ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పెద్ద కుమార్తె అలేఖ్య వైద్యాధికారిగా సేవలు అందిస్తుండగా, చిన్న కుమార్తె కీర్తి చదువు కొనసాగిస్తున్నారు.పలువురి సంతాపం: చాట్రాయి మండల తహసిల్దార్ విశ్వనాధరావు మృతి పట్ల నూజివీడు సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, నూజివీడు శాసనసభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు, నూజివీడు తహసిల్దార్ ఎల్లారావు, నియోజకవర్గ టిడిపి ఇన్చార్జి ముద్రబోయిన వెంకటేశ్వరరావు, జనసేన పార్టీ సమన్వయకర్త బర్మా ఫణి బాబు, సిపిఐ నాయకులు చలసాని రామారావు, ఏలూరు జిల్లా రైతు సంఘం అధ్యక్షులు నిమ్మగడ్డ నరసింహ లు తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.

అధికారంలోకి రాగానే అంగన్వాడీల సమస్యలు పరిష్కారం

రామ్మోహన్ నాయుడు

నర్సాపురం,మేజర్ న్యూస్:అంగన్వాడి ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను రాష్ట్ర ప్రభుత్వం పరిష్కరించాలని, లేనిపక్షంలో తెలుగుదేశం, జనసేన పార్టీల ఉమ్మడి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్వాడీ డిమాండ్లను అమలుచేసేందుకు కృషి చేస్తామని తెలుగుదేశం పార్టీ యువ నాయకుడు, కొవ్వలి ఫౌండేషన్ చైర్మన్ కొవ్వలి యతిరాజ రామ్మోహన్ నాయుడు అన్నారు. గురువారం స్థానిక అంబేద్కర్ సెంటర్లో సిఐటీయు అనుబంధ సంస్థ ఏపి అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ ఆధ్వర్యంలో 24రోజులుగా జరుగుతున్న నిరసన శిబి రాన్ని ఆయన సందర్శించారు. ఈ సందర్భంగాఅంగన్వాడీలతో ఆయన మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మొండి వైఖరి వీడనాడి అంగన్వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. గత ఎన్నికల ముందు అంగన్వాడీలకు జగన్ ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం, నాలుగున్నరేళ్లు గడచినా కనీస వేతనం ఇవ్వకపోవడం దారుణమన్నారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం గ్రాట్యూటీ ఇవ్వాలని, ఐసీడీఎస్‌కు బడ్జెట్ పెంచాలన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్ రూ5లక్షలు ఇచ్చి వేతనంలో సగం పెన్షన్‌గా ఇవ్వాలన్నారు. అంగన్‌వాడీలకు రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాలు వర్తించేలా చేయాలన్నారు. మెడికల్ లీవ్ సౌకర్యం, బీమా అమలు చేయాలన్నారు. అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న నిరసనకు అవసరమైన సహాయ, సహకారాలు వ్యక్తిగతంగా అందిస్తానని కొవ్వలి రామ్మోహన్ అన్నారు. సిఐటీయూ నాయకులు కవురు పెద్దిరాజు, ముచ్చర్ల త్రిమూర్తులు, పొన్నాడ రాము, అంగన్వాడి ఉద్యోగులు ఏనీలిమ, జిరాజేశ్వరి, జిశ్రీలక్ష్మి,ఎస్ ఉమా కృష్ణకుమారి, రజిని, వెంకటలక్ష్మి, తెదేపా నాయకులు భూపతి నరేష్, కొల్లు పెద్దిరాజు,మల్లాడి మూర్తి, రేవు పద్మారావు,నండా రామకృష్ణ,గుడాల సునీత,కొలచన పద్మ,గునిశెట్టి రామకృష్ణ,పెమ్మాడి శశి,ఆకుల భుజంగ రావు,భూపతి బాబ్జి ఆరేటి వేణు, గోపాలకృష్ణ, బస్వాని నాగమణి, కోటిపల్లి కన్నబాబు నంద్యాల బాబు, బర్రి మురళి, అన్నంనేడి గోపి, సంకు భాస్కర్ నాయుడు,బోగిరెడ్డి ముత్యం,మిరియాల వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

2వ రోజుకు మున్సిపల్ కార్మికుల సమ్మె

ఏలూరు, మేజర్ న్యూస్ : ఏఐటియుసి నాయకత్వంలో జరుగుతున్న మున్సిపల్ కార్మికుల సమ్మె గురువారం నాటికి రెండో రోజుకు చేరుకున్నది. గురువారం ఉదయం ఏలూరు నగరంలో మున్సిపల్ అధికారులు సమ్మె విచ్ఛిన్నానికి ప్రైవేటు వారితో పారిశుధ్య పనులను చేయిస్తున్న ప్రదేశాలలో ఏఐటీయూసీ అనుబంధ ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు, కార్యకర్తలు ప్రైవేటు వారు చేసే పనులను అడ్డుకున్నారు. ఏఐటియుసి ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మె శిబిరంలోకి కార్పొరేషన్‌లో పనిచేస్తున్న కంప్యూటర్ ఆపరేటర్స్ వర్క్ ఇన్స్పెక్టర్లు వచ్చి శిబిరంలో కూర్చున్న వారికి సంఘీభావం తెలిపారు. అలాగే టిడిపి ఎస్సీ సెల్ రాష్ట్ర నాయకులు జాల బాలాజీ సందర్శించి తమ మద్దతుని తెలియ జేశారు.సమ్మె పరిష్కారానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టకపోతే రానున్న రోజులలో సమ్మె నీ ఉధృతం చేస్తామని ఏఐటీయూసీ నాయకులు కె కృష్ణమాచార్యులు బండి వెంకటేశ్వరరావు ఏ అప్పలరాజు యూనియన్ జిల్లా కార్యదర్శి భజంత్రీ శ్రీనివాసరావు ఏఐటీయూసీ జిల్లా కోశాధికారి పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ ప్రభుత్వానికి హెచ్చరిక చేశారు. సమ్మె శిబిరంలో ఏఐటియుసి మరియు ఏపీ మున్సిపల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కార్యకర్తలు ఎస్ఎం వి సుబ్బారావు పోలా భాస్కర రావు గేదెల నాగేశ్వరరావు కే జగన్ అంత రాజు కిరణ్ మరియదాసు కిలారి వెంకన్న బట్టు నాగబాబు సతీష్ అశోక్ డి రవీంద్ర అల్లం పెద్దిరాజు అంతరాజు ఉమా కసింకోట మల్లమ్మ మోజేష్ బంగారు రమణమ్మ వెలగాడ శివకుమార్ తంగేళ్ల ఉమా మాడుగుల జగదీష్ బంగారు దుర్గాప్రసాద్ వై చిన్నమ్మ తదితరులు కూర్చున్నారు.

రూ.2.50కోట్లతో సీహెచ్సీ ఓపి భవనం ప్రారంభం

ఎమ్మెల్యే వాసుబాబు,వైద్య ఉన్నతాధికారులు

భీమడోలు, మేజర్ న్యూస్ : వైద్యరంగాన్ని బలోపేతం చేయడానికి సీఎం జగన్ నేతృత్వంలో వైసీపీ ప్రభుత్వం కృషి చేస్తుందని ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు అన్నారు. గురువారం భీమడోలు సామాజిక ఆరోగ్యకేంద్రం ఆవరణలో రూ.2.50 కోట్లతో నూతనంగా నిర్మించిన ఓపి బ్లాక్ భవనాన్ని, పలు విభాగాలను ఎమ్మెల్యే వాసుబాబు స్థానిక ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ప్రభుత్వం సమకూర్చిన అత్యాధునిక పరికరాల పనితీరును వైద్యాధికారులు ఎమ్మెల్యేకు వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుబాబు మాట్లాడుతూ పేదలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందించాలన్న ఉన్నత లక్ష్యంతో సీఎం జగన్ వైద్య విధానంలో వినూత్న మార్పులను తీసుకువచ్చారని, గ్రామాల్లో సైతం పీహెచ్సీ, సిహెచ్సి లలో వైద్యులు, వైద్య సిబ్బంది నియామకం వైద్య పరికరాల ఏర్పాటుతో నూతన ఒరవడికి సీఎం జగన్ శ్రీకారం చుట్టారని ఎమ్మెల్యే వాసుబాబు అన్నారు. కార్యక్రమంలో ఏలూరు డీసిహెచ్ఎస్ బి.సతీష్ పాల్, సిహెచ్సీ సూపరిండెంట్ సునీత, ఆసుపత్రి చైర్మన్ చింతా శ్రీరామచంద్రమూర్తి, సర్పంచ్ సునీత, ఎంపీపీ రామయ్య, జడ్పీటీసి భవానీ, సొసైటీ చైర్మన్ సత్యశ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ నీలిమా, ప్రజాప్రతినిధులు, వైద్య అధికారులు పాల్గొన్నారు.

ప్రజా ప్రయోజనాల కోసమే పథకాలు

ప్రభుత్వ విప్ ముదునూరి

మొగల్తూరు, మేజర్ న్యూస్:ఏ కార్యము తలపెట్టిన శాశ్వతమైన ఆలోచనలతో ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి చేయడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.
మొగల్తూరు మండలం పరిధిలో రూ: 2,750 నుండి రూ: 3,000 పెంచిన వైయస్సార్ పెన్షన్ కానుక పంపిణీ కార్యక్రమాన్ని గురువారం ప్రసాదరాజు ప్రారంభించారు. మొగల్తూరు పెనుమత్స రంగరాజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమములో కొత్తగా అర్హులైన 221 మంది పెన్షన్ దారులకు రూ: 3,000 చొప్పున నగదును అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం మాట తప్పని మడమ తిప్పని నేతగా ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి శాశ్వతమైన ఆలోచనలతో పరిపాలన చేస్తున్నారని ఆయన అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అర్హులైన వారికి పెన్షన్లు అందజేస్తూ రుణమాఫీ, అమ్మవడి, చేయూత ,మత్స్యకార భరోసా, ఆటో, కాపు నేస్తం, విద్యా దీవెన, వసతి దీవిన, సున్నా వడ్డీ వంటి పథకాలను అన్న మాట ప్రకారం టైముకు నేరుగా లబ్ధిదారులు ఖాతాల్లో వేయటం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా.గతలో 39 లక్షల మంది కి 4 వందల కోట్లు పెన్షన్లు ఇచ్చేవారని ఈ ప్రభుత్వం వచ్చాక 65 సంవత్సరములు నుండి 60 సంవత్సరములకు తగ్గించి 64 లక్షల మందికి రెండు వేల కోట్లు పెన్షన్లు అందిస్తున్నామని అలాగే కులవృత్తులు చేసుకునే వారికి 55 సంవత్సరములకే పెన్షన్ ఇస్తున్నామని ఆయన అన్నారు.నరసాపురం నియోజకవర్గంలో 70 వేల మంది కుటుంబలు ఉండగా 17, 800 మందికి పెన్షన్లు ఇచ్చే వారిని మన ప్రభుత్వంలో పదివేలు పెన్షన్లు పెంచి 28,800వేల మందికి అందిస్తున్నామని ఆయన అన్నారు. అవ్వ తాతలు బయటకు వెళ్ళకుండా ఒకటవ తేదీ తెల్లవారుజామునే పువ్వుల్లో పెట్టి పెన్షన్ అందిస్తున్నామని వారి ముఖములలో ఆనందాన్ని చూస్తున్నామని ఆయన అన్నారు. గత ప్రభుత్వాలకి ఈ ప్రభుత్వానికి మార్పును గమనించాలని ఆయన కోరారు. రానున్న రోజుల్లో ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డిని మీరందరూ మారో సారి ఆశీర్వదించాలని మరిన్ని కార్యక్రమాలు చేయుటకు సిద్ధంగా ఉన్నామని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజు అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి తిరుమని బాపూజీ, వైస్ ఎంపీపీలు కవురు సీతామాలక్ష్మి, కైలా సుబ్బారావు, గ్రామ సర్పంచ్ పడవల మేరీ సత్యనారాయణ, మాజీ ఏఎంసీ చైర్మన్ కొల్లా బత్తుల రవి,కర్రీ ఏసుబాబు, మోటుపల్లి రాం భాస్కరరావు, తిరుమని విజయ లక్ష్మి, రేవునారాయణమూర్తి, అల్లూరి రంగరాజు, తోటకూరి శివాజీ రాజు,పోతులరమేష్,లింగంవాసుబాబు,కవురుఆదినారాయణ ,తణుకుల వాసు ,బర్రి సీతారామరాజు, మల్లాడి రాజు ,బందెల ఎలీషా, బాల నాగ మల్లేశ్వరరావు,బర్రె వెంకన్న ,వేగి రాజశేఖర్, రాగి శెట్టి ఏసు, సాధనాల నాగరాజు,కడలి ఏసుబాబు ఎంపిడిఓ బాబ్జి రాజు పాల్గొన్నారు.

అవ్వ తాతలకు అండ సీఎం జగన్.. ఎమ్మెల్యే చెరుకువాడ

రాష్ట్ర ప్రజలకు కనీస భరోసా జగన్
సంక్షేమ పథకాలలో దేశంలోనే ఆంధ్రప్రదేశ్ ఫస్ట్

పెనుమంట్ర, మేజర్ న్యూస్ :గర్భంలో ఉన్న శిశు మొదలు వృద్ధాప్యంలో ఉన్న అవ్వ తాతలకు నేనున్నానని కనీస భరోసాతో, సంక్షేమ పథకాలు అమలులో దేశంలోని మొట్టమొదటి స్థానంలో నిలిచిన ఆంధ్రప్రదేశ్ ఈ ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డికే చెందుతుందని ఆచంట ఎమ్మెల్యే, మాజీ మంత్రి చెరుకువాడ రంగనాథరాజు అన్నారు. గురువారం మండలంలోని బ్రాహ్మణ చెరువు గ్రామంలో గల మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో వైయస్సార్ పెన్షన్ కానుక మూడు వేల రూపాయలకు పెంచిన సందర్భంగా ఏర్పాటుచేసిన ఉత్సవాలలో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గతంలో పెన్షన్లు ఇవ్వాలంటే ఎవరైనా చనిపోతే గాని మంజూరు చేసేవారు కాదని, నిత్యం పంచాయతీ చుట్టూ తిరగాల్సి వచ్చేదని నేడు అ పరిస్థితి లేకుండా మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా వాలంటీర్ల ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం, అర్హులైన వారికి నెలలో మొదటి రోజునే వాలంటీర్ల ద్వారా పెన్షన్ నగదు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.మండలంలో 18 వేలకు పైగా తెల్ల కార్డులు ఉండగా సుమారు 9000 మందికి సంక్షేమ పథకాల్లో ప్రధానంగా పెన్షన్ల రూపంలో అందించడం జరుగుతుందని నేడు మండల స్థాయిలో గ్రామాలకు నూతనంగా 207 పెన్షన్లు మంజూరు చేయడం జరిగిందన్నారు.మతిభ్రమించి మాట్లాడుతున్నారు.జరగబోయే ఎన్నికల కురుక్షేత్ర సంగ్రామంలో గెలుపు ఓటములు ప్రజలే తేలుస్తారనీ అన్నారు. కార్యక్రమంలో కొత్తగా మంజూ